రెవిన్యూ జట్టుపై పోలీసు జట్టు విజయం

- ఆటలతోనే మానసిక ఉల్లాసం
- జిల్లా అదనపు ఎస్పీ జె.తిప్పేస్వామి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ఉద్యోగస్తులకు ఆటలతోనే ఒత్తిడి పోయి మానసిక ఉల్లాసం కలుగుతుందని జిల్లా అధనపు ఎస్పి జే తిప్పేస్వామి పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ సమన్వయంగా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్, జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాలమేరకు ఆదివారం ఉదయం ఎచ్చెర్ల మండలంలోని శ్రీశివాని ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో పోలీస్ రెవెన్యూ జట్టుల మధ్య స్నేహపూర్వకమైన క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ స్నేహం పూర్వకమైన క్రికెట్ మ్యాచ్‌కు అదనపు ఎస్పీ జె తిప్పేస్వామి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ గ్రామంలో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు నిర్మిత 20 ఓవర్లు 204 పరుగులు చేసింది. అనంతరం రెవిన్యూ జట్టు 177 పరుగులు చేసి ఆలౌట్ అయింది. రెవిన్యూ జట్టు తరపున సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీన కెప్టెన్‌గాను, పోలీస్ జట్టు తరపున ట్రైన్ డిఎస్పి సిహెచ్ రాజా కెప్టెన్‌గాను వ్యవహరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ తిప్పేస్వామి మాట్లాడుతూ అనేక ఒత్తిడులు ఎదుర్కొని రెవెన్యూ, పోలీస్ శాఖ ఉద్యోస్తులు విధులు నిర్వహిస్తారని అలాంటి ఒత్తిడికి ఉపశమనం కేవలం క్రీడలు అని గుర్తించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం ఈ స్నేహం పూరకమైన క్రికెట్ మ్యాచ్ నిర్వహించమని ఆయన తెలిపారు. ఉద్యోగస్తులు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడలకు ఆటలకు కేటాయించా లని ఆయన తెలిపారు. మంచి పౌష్టికాహారమైన ఆహారాన్ని తీసుకుంటూ రోజు ఎక్సర్సైజ్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి మ్యాచ్‌ల నిర్వహణ ద్వారా ఉద్యోగస్తులలో సమన్వయం ఏర్పడి అందరూ సమిష్టిగా పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ట్రైన్ డిఎస్పి సిహెచ్ రాజా, శివాని ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ వి దుర్గా ప్రసాద్ రాజు, ప్రిన్సిపల్ వై శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ జి.టి చంద్రశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ టి బాలాజీ, ఆర్ఐలు సురేష్ ఉమా, మహేశ్వర రావు, ఇరు జట్టు సభ్యులు, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అండర్-14 బాలబాలికల రగ్బీ జట్టు ఎంపికలు

విశాలాంధ్ర-టెక్కలి : శ్రీకాకుళం జిల్లా రగ్బీ అసోసియేషన్ సెలక్షన్స్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అండర్ 14 (సబ్ జూనియర్) బాల బాలికలు రగ్బీ జట్టు ఎంపికలు డొంకన రామకృష్ణ శ్రీకాకుళం జిల్లా కోశాధికారి ప్రారంభించారు. మొత్తం జట్టులో 24 మందికి ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపికైన క్రీడాకారులు ఉద్దేశించి డొంకన రామకృష్ణ రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మన శ్రీకాకుళం జిల్లా కి పేరు తెస్తారని దీవించారు, రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 3,4 తేదీల్లో విశాఖపట్నంలోని భీమిలి సన్రైజ్ స్కూలు లో ఈ పోటీలు జరుగుతాయి, ఈ ఎంపికైన క్రీడాకారుల విశాఖపట్నం వెళ్లడానికి ప్రయాణ ఖర్చులు శ్రీకాకుళం జిల్లా రగ్బీ అసోసియేషన్ ట్రెజరర్ డొంకన రామకృష్ణ ఇవ్వడం జరిగింది, ఎంపికలో శ్రీకాకుళం జిల్లా రగ్బీ ఆర్గనైజేషన్ సెక్రటరీ బాడాన నారాయణరావు, కె.కె.రామిరెడ్డి, కాపుల రఘునాథరావు, ఎన్.జగదీష్, డి.నాగరాజు.శైలజ, పి.జగదీష్, ఎస్.రమేష్, సీతయ్య, పూర్ణచంద్రావు, నర్మదా తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంట రుణాలు రెన్యువల్ చేసుకోవాలి

పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: వ్యవసాయ పరపతి సంఘం కృష్ణాపురం పరిధిలో పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి అందించే రాయితీని పొందాలని పిఎసిఎస్ అధ్యక్షులు గురుగు బెల్లి శ్రీనివాసరావు తెలిపారు. పంట రుణా లు తీసుకున్న ప్రతి రైతు ఫిబ్రవరి 28వ తేదీ లోగా ఏడు శాతం వడ్డీతో రెన్యువల్ చేసుకో వాలన్నారు.28వ తేదీ దాటితే 13 శాతం వడ్డీ పడుతుంది సీఈవో గంగు వెంకటరమణ వివరించారు. అదే సమయంలో అసలు వడ్డీతో సహా కట్టవలసి ఉంటుందన్నారు. ఏడు శాతం వడ్డీతో కట్టిన రైతులకు ప్రభుత్వం అందించే రాయితీ ఉంటుందన్నారు. ఈ రాయితీ పొందే రైతులు కేవైసీ చేయవలసి ఉన్నందున ఆధార్ రేషన్ కార్డు జిరాక్స్‌తోపాటు వన్ బి ఒరిజినల్ మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, కోపరేటివ్ బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్, పాన్‌కార్డు జిరాక్స్ పత్రాలను తీసుకొని నేరుగా సంఘ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన వడ్డీ రాయితీని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసరావు రైతులను కోరారు.

బస్సు క్లీనర్ కుటుంబానికి రూ. 2లక్షలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : భీమిలో శనివారం జరిగిన సిద్దం బహిరంగ సభకు కార్యకర్తలకు తీసుకువెళ్ళేందుకు వచ్చిన బస్సు ప్రమాధంలో మృతి చెందిన బస్సు క్లీనర్ ఉప్పాడ లక్ష్మణరావు కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి రూ. 2 లక్షలు ఆర్థిక సహాయం అందించారని జిల్లా వైఎస్సార్‌పార్టీ అద్యక్షులు ధర్మాన క్రిష్ణదాస్, టెక్కలి ఎమ్మెల్యే అభ్యార్థి దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుశం పార్లమెంటు సభ్యులు పేరాడ తిలక్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. లక్ష్మణరావు మృతి చాలా బాదాకరమని, అయన కుటుంబానికి పార్టీఅండగా ఉంటుందని స్థానిక పీఏసీఎస్ అద్యక్షుడు బాడాన మురళి, మండల పార్టీ అద్యక్షుడు నూక సత్యరాజు, జేసీఎస్ కన్వీనర్ గద్దవలస నాగభూషణరావులు అన్నారు.

'సిద్ధం' సభతో ముందుకెళ్తున్నాం

విశాలాంధ్ర-పోలాకి : వైస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సిద్దం సభతో ముందుకు వెళ్తున్నామని ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ డైరెక్టర్లు అన్నారు. వైఎస్ఆర్సిపి శనివారం నిర్వ హించిన సిద్ధం సభ కేడర్‌కు నూతనుత్తేజాన్ని ఇవ్వటమే కాకుండా 175 లక్ష్యం సాధిస్తా మన్న విశ్వాసం ఏర్పడిందని కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు అన్నారు. పోలాకిలో శిష్టకరణం డైరెక్టర్ సదాశివుని క్రిష్ణ, కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతినిధి కణితి కృష్ణారావు, వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పొట్నూరు సాయిప్రసాద్‌లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్షాలపై విమర్శలకంటే ప్రభుత్వం చేసిన, చేస్తున్న అభివృద్ధి వివరిస్తూ చెప్పిన విషయాలు ప్రజల నెంతగానో ఆకట్టు కున్నాయని వీరన్నారు. శనివారం సిద్ధం సభకు హాజరైన ప్రతి ఒక్క వ్యక్తి ఆదివారం నుండే మళ్ళీ జగన్ ప్రభుత్వం రావాలంటూ ప్రయత్నం మొదలు పెట్టామన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ ధర్మాన కృష్ణదాస్, యూత్ ఐకాన్ ధర్మాన కృష్ణచైతన్యల నాయకత్వంలో జరిగిన అభివృద్ధికి చిహ్నంగా రాబోయే ఎన్నికల్లో నరసన్నపేట నియోజకవర్గంలో 20వేలకుపైగా మెజారిటీ సాధించే దిశలో తామంతా కృషి చేస్తున్నామని అన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను సిఎం చేయాలి

- మంచి చేశామనిపిస్తేనే వైసిపికి ఓటు వేయండి
- రాష్ట్ర మంత్రి డాక్టర్ సీధిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస : మహిళలను మహారాణులుగా చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ "నే చేయాలని. మీకు, మీకుటుంభానికి మంచిచేశామని అనిపిస్తేనే వైసిపికి ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర మత్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సిధిరి అప్పలరాజు అన్నారు. ఆదివారం అసరా 4వ విడత పంపిణీ సంబరాలను పలాస మండలం డ్వాక్రా మహిళలతో పలాస జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో, మున్సిపాలిటీ డ్వాక్రా మహిళతో కాశీబుగ్గ సంత మైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి డా.అప్పలరాజు మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం లేదంటే నిరుద్యోగ భృతి వంటి హామీలు ఇచ్చి అమలు చేశారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల ప్రచారంలో ఎన్నికల నాటికి డ్వాక్రా మహిళలకు ఎంత అప్పుకు నాలుగు విడతలలో వడ్డీ అప్పు మాఫీ చేయడం జరుగుతుందని చెప్పి నేటికి ఆ హామిని అమలు చేశారని అన్నారు. గత పాలనలో పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీలు చుట్టూ తిరిగి, వారికి ఎంతో కొంత ఇచ్చుకొని, ఇంటికి పసుపుజెండా కట్టి, పసుపుచీరతో వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి పథకాలు పంపిణీ జరుగుతుందని, గత పాలన కావాలా నేటి పాలన కావాలో చెప్పాలని మహిళలకు ప్రశ్నించారు. మరో పదిరోజులలో అసరా పథకం నగదు కూడా ఖాతాలలో జమకానుందన్నారు. పథకాలు కింద ప్రజలకు డబ్బులు చెల్లిస్తుంటే చంద్రబాబు సోమరిపోతులని చేస్తున్నారని. రాష్ట్రం శ్రీలంకలా తయారు అవుతుందని ఎద్దేవా చేసి, ఇళ పదాలు ఇవ్వకుండా కోర్టులో కేసులు కూడా వేశారని. నేడు అన్ని ఇస్తానని అంటున్నారని. అప్పుడు రాష్ట్రం సింగపూర్ అవుతుందా అని ప్రశ్నించారు. నేడు మీ ఇళ్లకు వస్తున్న టిడిపి నాయకులకు 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో చేసిన మేలు ఏమిటి అని సైనికుల్లా నిలదీయాలన్నారు. జగన్ ప్రభుత్వంలో పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతీ ఒక్కరికి పథకాలు అందించి ప్రతీ ఒక్కరికి మేలు చేశారని, సంక్షేమం కొనసాగాలన్నా ఇంకా కావాలన్నా మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్న బాధ్యత మీపై ఉందన్నారు. పలాస నియోజకవర్గంలో తన పాలనలో కోవిడ్ సమయం పోగా మూడున్నర ఏళ్లలో కిడ్ని రోగుల కోసం ఆసుపత్రి నిర్మించడం, ఎక్కడో ఉన్న వంశదార నుంచి శుద్ధజలాలను తెచ్చి ఇంటింటికి పైపులైను ద్వారా అందించడం జరిగిందని, గతంలో ఏ గ్రామంలో అయినా పైపు లైన్ వేసి నీరు అందించారా అని ప్రశ్నించారు. అంతే కాకుండా రోడ్లు వేయడం. కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మీకు మంచి చేశామని అనిపిస్తే మరో మారు వైకాపా పార్టీకి ఓటు వేసి జగన్ ను ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. ఈ సభలో పలాస ఎంపిపి ఉంగ ప్రవీణ పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు, ఉంగ సాయి, ఎంఎస్ మూర్తి, పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్ లు పలాస కాశీబుగ్గ మునిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు. ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్. వైస్ చైర్మన్లు మీసాల సురేష్ బాబు, బోర బుజ్జి, కమీషనర్ టి.నాగెంద్రకుమార్ మెప్మా పిడి కిరణ్ కుమార్, ఎపిడి మల్లేశ్వరరావు, ఎంపిడిఓ ఎన్. రమేష్ నాయుడు. వివిద వార్డుల కౌన్సిలర్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

30న విశ్వకర్మ పథకం అవగాహన సదస్సు

డిఆర్డిఎ అండ్ డిపిఓ శ్రీకాకుళం సంయుక్త ఆధ్వర్యంలో సదస్సు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జనవరి 30, మంగళవారం ఉదయం 10 గంటలకు శ్రీకాకుళం జిల్లా, డీ.ఆర్.డీ.ఎ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం పైన భారత ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలోని, ఎమ్ఎస్ఎమ్ఈ - డెవలప్మెంట్ %ఆ% ఫెసిలిటేషన్ ఆఫీస్, విశాఖపట్నం మరియు జిల్లా పరిశ్రమల శాఖ (డిఐసి), డిఆర్డిఎ అండ్ డిపిఓ శ్రీకాకుళం సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగనుంది. స్వయం ఉపాధి ప్రాతిపాదికన రంగంలో పైన పేర్కొన్న కుటుంబ ఆధారిత వ్యాపారాలలో నిమగ్నమైన చేతులు మరియు పనిముట్లతోచేసే చేతి వృత్తిదారుల కొరకు అవగాహన సదస్సు నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం రిజిస్ట్రేషన్ చేయబడుతుంది కావున సంబంధిత కులవృత్తిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి విశ్వకర్మ పథకము ద్వారా వచ్చే లబ్ధిని పొందగలరు. ఇతర వివరాల కొరకు డి.వి.ఎస్.ఆర్. మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ వారి ఫోన్ నెంబర్ 9492689462కు సంప్రదించగలరు.

నేడు శ్రీకాకుళంలో ప్రభుత్వ పింఛనుదారుల మహాధర్నా

విశాలాంధ్ర-పలాస : ప్రభుత్వ పింఛనుదారుల సమస్యలు సాధన కోసం శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నేడు మహా ధర్నా కార్యక్రమాన్ని చేడవతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పింఛనుదారుల అసొసియేషన్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు ఆర్.రామచంద్రరాజు, డాక్టర్ కుమార్‌నాయిక్ ప్రకటనలో తెలిపారు. 11వ పిఆర్‌సిలో తగ్గించిన అడిషనల్ క్వాంటమ్‌ను గతంలో 10వ పిఆర్‌సిలో ఇచ్చిన విధంగానే ఇవ్వాలని, గతంలో ఇచ్చిన దానికి ఇప్పుడు తగ్గించడం ఏమిటని, పెండింగ్‌లో ఉన్న డియర్ నెస్ అలవెన్సు బకాయిలను విడుదల చేయాలని, వృద్దులైన తమకు అన్ని రకాల వ్యాధులకు గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. కనుక ప్రభుత్వ పింఛనుదారులందరు హాజరుకావాలని తెలిపారు.

ఏపీటీఎఫ్ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-జలుమూరు : మండల ఏపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. జలుమూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన ఎన్నికలో అధ్యక్షుడిగా మెండ రామారావు, ప్రధాన కార్యదర్శిగా ఆనెం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పి. ఈశ్వరరావు, చంద్రభూషణ్, కె.రమాదేవిలను ఎన్నుకున్నారు. సిపిఎస్ రద్దు పై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

జిల్లా నూతన కలెక్టర్‌గా మనాజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : జిల్లా నూతన కలెక్టర్‌గా మంజీర్ జిలానీ సమూన్‌ను రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌ను కమిషనర్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌గా పోస్టుకు బదిలీపై వెళ్లనున్నారు.

రానున్నది టీడీపీ ప్రభుత్వమే

విశాలాంధ్ర-మందస : 2024 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని, రానున్నది నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీ ప్రభుత్వమేనని మందస మండల టీడీపీ అధ్యక్షులు బావన దుర్యోదన అన్నారు. ఆదివారం మండలం లో బెల్లుపటియా, హెరాన్నాళి, శ్రీరాంపురం, సిద్దిగాం గ్రామాల్లో పల్లెపల్లెకు టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీకే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో తమిరి భాస్కరరావు, రాజాన మహేష్, అగ్గున్న జయరాం, మెట్ట మహేష్, ఎం.చంద్రశేఖర్, దేబాసిస్ పండా, కొనారి తులసిరావు, అడ్డి ఉమాపతి, రాపక నారాయణ, జక్కుల జోగారావు, గొర్ల హరీష్, టి.వేణుగోపాల్‌లు పాల్గొన్నారు.

భీమిలి సభా వైసీపీలో జోష్‌ను నింపింది : నేతలు

విశాలాంధ్ర-కొత్తూరు : భీమిలిలో వైసీపీ నిర్వహించిన సిద్ధం ఎన్నికలకు సమాయత్తం సభ విజయవంతమైందని కొత్తూరు వైసీపీ ముఖ్య నాయకులు అన్నారు. ఆదివారం మీడియాతో వారు మాట్లాడారు. పీఏసీఎస్ చైర్మెన్ చింతాడ సూర్యనారాయణ మాట్లాడుతూ అంచనాలకు మించి జనాలు తరలివచ్చారు. పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన సందేశం కార్యకర్తలను ఉత్తేజపరిచింది, జోష్‌ను నింపింది. అత్యధిక సీట్లు వైసీపీకి వస్తాయి. మరల సీఎం జగనన్నే అని వైసీపీ నాయకులు అన్నారు. ఈ మీడియా సమావేశంలో వైసిపి నాయకులు సర్పంచ్ సాధుబాబు, జి.నాగేంద్ర, జి.తమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి జనసేన పార్టీ ముందుంటుంది

విశాలాంధ్ర-మందస : గిరిజనుల అభివృద్ధికి జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుందని శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు. ఆదివారం మండలం దబారుసింగి గ్రామంలో జనసేన గిరిజన గళం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గిరిజనుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ పార్టీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ దుర్గారావు, అర్జున్ భూపతి, కె.యాదవ్, మెత్త అవినాశ్, హరీష్ శ్రీకాంత్, దిలీప్ పాణిగ్రాహి, కొన కృష్ణారావు, వంశికృష్ణ చౌదరి, లావేటి సురేష్, టి.సందీప్, కిరణ్ పాల్గొన్నారు.

దాతలకు ఘన సత్కారం

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటిలో నూతనంగా నిర్మాణ పనులు చేపడుతున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీ జగన్నాథ స్వామి వారి దేవాలయం పనులను దాతలు విశ్రాంతి డి.ఎస్.పి ఎస్‌వివి ప్రసాద్ రావు, రోహన్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా బెహరావీధిలో పునర్నిర్మాణం అవుతున్న శ్రీజగన్నాధం స్వామి వారి ఆలయానికి విశాఖకు చెందిన రోహన్ కుమార్ 50 వేలు రూపాయలు జగన్నాథ స్వామి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కవిటి లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఇప్పటికే 50 వేల రూపాయలు అందించారు. అనంతరం విశ్రాంతి డిఎస్పి ఎస్ వి వి ప్రసాద్ రావు, రోహన్ కుమార్ ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాపయ్య రెడ్డి, మొగలిపురి సీతాలు, కోదండరావు, డాక్టర్ పూడి కిరణ్ కుమార్, అశోక్, అనిల్, సునీల్, గిరి బెహరా, తిరుపతి బెహరా, సంతు బెహరా, త్రినాథ్ బెహరా, దుర్యోధన, తొత్తిడిపుట్టుగ గ్రామ యువత తదితరులు పాల్గున్నారు.

క్రీడల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం : చదువుతో పాటు యువతీ, యువకులు క్రీడల్లో ఉన్నత శిఖరాలకు చేరాలని పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఆదివారం పాతపట్నం మండలం కొరసవాడ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర విజేతలకు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని విజేత లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండి రాష్టానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని క్రీడలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం గ్రామీణ క్రీడలు వెలికి తీసేందుకే ప్రవేశ పెట్టారన్నారు. నియోజకవర్గ మొదటి బహుమతి రూ.35వేలు క్రీడాకారుల అకౌంట్ కే జమ అవుతుందని అన్నారు. ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఎంఈఓ బి.శ్రీధర్, ఎంపీటీసీ ఎం.తాతయ్య, ఉపాధ్యాయులు, వైస్సార్సీపీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కంచిలిలో వైఎస్సార్ ఆసరా సందడి

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : గతంలో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీలో భాగంగా 4వ విడత నిధులను డ్వాక్రా సంఘాల ఖాతాల్లో జమ చేస్తున్న వైఎస్సార్ ఆసరా కార్యక్రమం ద్వారా కంచిలిలో ఆ పార్టీ నేతలు సందడి చేశారు. కంచిలి వెలుగు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల నలుమూలల నుంచి మహిళలు హాజరయ్యారు. స్థానిక ఎంపీపీ పైల దేవదాసురెడ్డి అధ్యక్షతన జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, శ్రీకాకుళం లోక్‌సభ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్, ఎపిఎం ఉమారాణి, వైకాపా నేతలు మృత్యుంజయరావు, లడ్డుకేశవపాత్రో తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు విజయవంతంగా రుణమాఫీ చేసిన వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ ఈ దేశంలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసిన ఘనత ఒక్క వైఎస్ జగన్‌కే దక్కుతుందని అన్నారు. ఈ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ఐదేళ్లుగా అటు రాష్ట్ర అభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున కృషి చేస్తుందని అన్నారు. ఇటువంటి అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మళ్లీ సిఎం కావాలని పిలుపునిచ్చారు.

ఏపీయూడబ్ల్యూజే టెక్కలి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-టెక్కలి : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టెక్కలి యూనిట్ సమావేశం స్థానిక జగతిమట్ట దగ్గర ఆదివారం సీనియర్ జర్నలిస్ట్ బి.నర్సింగరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ మేరకు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా సంస్థ గుర్తింపు కార్డు లు ఉన్న ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం ఇల్లు పట్టాలు మంజూరు చేయాలని అలాగే గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన ప్రెస్ క్లబ్ స్థలంలో ప్రెస్ క్లబ్ భావన నిర్మాణం కోసం చర్చించడం జరిగింది. ఈ మేరకు సభ్యులందరూ ప్రజా ప్రతినిధులు మరియు అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేయాలని నిర్ణయించారు. 2024-25 సంవత్సరానికి గాను ఏపీయూడబ్ల్యూజే టెక్కలి యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేయడం జరిగింది. ఈ మేరకు అధ్యక్షుడిగా బి.నర్సింగరావు, ప్రధాన కార్యదర్శిగా నర్సిపురం శేఖర్, ట్రెజరర్ గా గణే శివకుమార్, ఉపాధ్యక్షుడిగా గుంట చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శులుగా చింతాడ బాలకృష్ణ, డొక్కరి కృష్ణారావు, బి.హరినాథ్ రెడ్డి, ముఖ్య కార్యనిర్వహకులుగా దుప్పల శ్రీనివాసరావు, పోలాకి బాలకృష్ణ, కారగ్గి రామారావు, బొంగు చంద్రావు, మక్కా నరసింహమూర్తి సభ్యులుగా పి.రవికుమార్, పి.శ్రీనివాసరావు, పి. జగదీష్, పి.తేజేశ్వరరావు, డి.దుర్యోధనరావు, ఎల్. పాపారావు, డి.వెంకటేష్ తదితరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మిన్నారావుకు సేవారత్న పురస్కారం

విశాలాంధ్ర-సోంపేట : హృదయం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కర్రి మిన్నారావుకు సేవారత్న పురస్కారం లభించింది. అనేక ఏళ్లుగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారు లకు రక్తాన్ని అందజేయాలన్న సత్సంకల్పంతో హృదయం ఫౌండేషన్ స్థాపించి వందలాది మందికి రక్తదానం అందిస్తున్న కర్రి మిన్నారావును తాసుబిల్లి ఫౌండేషన్ గుర్తించింది. ఆయనకు ఆదివారం ఘనంగా సత్కరించి అవార్డును బహుకరించారు. కార్యక్రమంలో తాసుబిల్లి పౌండేషన్ వ్యవస్థాపకుడు శంకర్ నాయుడు, హృదయం ఫౌండేషన్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు అందజేత

విశాలాంధ్ర-పలాస : పలాస కొత్తవీధికి చెందిన సకలభక్తుల గిరిబాబుకు కాలికి తీవ్ర గాయమైంది. ఈ విషయం తెలుసుకున్న కలం గళం క్రియేషన్స్ దుర్యోదన, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెలు గోపాల్ బాధితునికి ఆదివారం నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం గిరిబాబు యోగక్షేమాలు, ఆర్థిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిబాబు భవిష్యత్‌లో తమవంతు కూడా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పన మధుబాబు, ఇరిగేషన్ అధికారి పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు దాసరి శ్రీనివాసరావు, గ్రీన్ ఆర్మీ సభ్యులు రెయిన్బో నూకల శ్యామసుందరరావు, కార్యదర్శి బందాపు తిరుమల, పలాస యూత్ అసోసియేషన్ అధ్యక్షులునక్క అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస - పూండి రైల్వేస్టేషన్ల మధ్య గుర్తు తెలియని రైలు నుంచి వ్యక్తి జారి మృతి చెందిన జిఆర్‌పి ఎస్.ఐ షేక్ షరీఫ్ తెలిపారు. రైలు నుంచి జారిపడిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని, మృతుడు వివరాలు తెలియరాలేదని, మృతుడు 25 నుంచి 30 సంవత్సరాలు మధ్య వయస్సు ఉంటుందని, కేసు నమోదు చేసి మృతదేహాన్ని పలాస ప్రభుత్వాసు పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని జిఆర్‌పి ఎస్.ఐ షేక్ షరీఫ్ తెలిపారు.

ఆక్రమణలపై కోర్టును ఆశ్రయిస్తాం

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆక్రమాలపై న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని గరీబ్ గౌడు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు భార్గవి పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి ఎండోమెంట్స్ శాఖ తీసుకున్న చర్యలు ఏమిటని ప్రశ్నించారు. సర్వే నంబర్లు 73, 76లో ఆలయ భూముల ఆక్రమాలకు గురవుతున్నా దేవాదాయ శాఖ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.

తప్పుడు కార్యక్రమాలకు పాల్పడితే ఇంటిని ముట్టడిస్తాం

మంత్రి అప్పలరాజుకు హెచ్చరించిన బెంతో ఒరియాలు

విశాలాంధ్ర-కవిటి : బెంతో ఒరియాలు పట్ల ప్రభుత్వానికి తప్పుడు సంకేతాన్ని పంపించిన తీరును ఖండిస్తూ కవిటి మండల కేంద్రంలో బెంతో ఒరియా లు అసహనం వ్యక్తం చేస్తూ మోకాళ్లపై నిలబడి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని తమ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని కోరుతూ 32వ రోజు రిలే నిరాహార దీక్ష బెంతోరియా నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాలం లో పలాస డివిజన్ కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబా యోగేశ్వర్ రావు (వాబా యోగి) వద్ది, ఒరియా, నకిలీ బెంతో ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దని చేసిన ర్యాలీకి రాష్ట్ర పశు సంవర్ధక మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు వెళ్లి సంఘీభావం తెలిపి ప్రభుత్వానికి తప్పుడు సంకేతాలు పంపించిన తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు.మంత్రి సీదిరి అప్పలరాజుకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బెంతో ఒరియాలకు వ్యతిరేకం గా ఇలాంటి తప్పుడు కార్యక్రమాలకి పాల్పడితే మంత్రి అప్పలరాజు ఇంటిని కూడా ముట్టడిస్తామని బెంతో ఒరియా లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజనీ కుమార్ దొళాయి, సుమన్ బిసాయి, మాజీ సర్పంచ్ భగవాన్ బిసాయి, సర్పంచ్ ప్రతినిధి గొంగా సాహు, బృందావన్ బిసాయి, దుదిష్టి మజ్జి, జాదవ్ సాహు, శ్రీరామ్ బిసాయి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ లేకుండా వేతనాల పెంపు..!

- ఇదేమి ప్రభుత్వం.... - విశ్రాంత ఎమ్మార్వో జనార్దన్ రావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: పీఆర్సీ లేకుండా ఉద్యోగులకు వేతనాలు పెంచుతున్నట్లు గర్వంగా చెప్పుకుంటున్న ప్రభుత్వం నా ముప్పైఎనిమిదేళ్ల సర్వీసులో ఇదే చూడ్డం, ఇంత కంటే సిగ్గుమాలిన ప్రక టన ఇంకేదీ ఉండబోదని రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం మాజీ సహ అధ్యక్షుడు, విశ్రాంత ఎమ్మార్వో,తెలుగుదేశం పార్టీ నాయ కుడు పేదాడ జనార్ధనరావు ధ్వజమెత్తారు. ఆయన ఆదివారం ఆమదాలవలస శ్రీహరి పురంలో విలేఖరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల వైకాపా ప్రభుత్వం నిరంకుశ వైఖరిని అవలంబిస్తోందని జనా ర్ధనరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు మాటల మూటలుగానే మిగిలిపోయాయని అన్నారు. సకాలంలో పెన్షన్లు జీతాలు కూడా ఇచ్చుకోలేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాల్జేసిన జగన్మోహన రెడ్డిని,ఆయన పార్టీని రానున్న ఎన్నికల్లో తిప్పి కొట్టి అభివృ ద్ధికి పెట్టింది పేరైన తెలుగుదేశం పార్టీకి ఘనవిజయం కట్టబెట్టి మరోసారి నారా చంద్రబాబు నాయుడి ని ముఖ్యమంత్రి ని చేయాల్సిన అవసరం ఉద్యోగులపై ఉంద న్నారు. సమావేశంలో ఆమదాలవలస మునిసిపాలిటీ మాజీ చైర్మన్ కూన అప్పల నాయుడు కూడా పాల్గొన్నారు.

నెంబర్-1 సీఎం వైఎస్ జగన్ : ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: భారతదేశంలోనే నెంబర్-1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డే నని, సీఎం జగనన్న వైద్య రంగానికి పెద్ద పీట వేస్తూ ముందుకు దూసుకు పోతున్నారని పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. అదివారం పాతపట్నం సామాజక ఏరియా ఆసుపత్రిలోని నాబార్డ్ నిధులతో ఎన్‌సిసి ప్రైవేట్ లిమిటెడ్ వారు ఒక కోటి రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టిన గదులను ఎమ్మెల్యే శాంతి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శాంతి ఆసుపత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నిండు నూరేళ జీవించాలన్న ఉద్దేశ్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం, ఆరోగ్య సురక్ష, వైద్య సిబ్బంది నియామకం చేపట్టారని కొనియాడారు. పేద ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ తరహాలో మంచి వైద్యం అందించే ఘనత సీఎం జగనన్న దేనని కొనియాడారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ దొర సావిత్రమ్మ, వైస్ ఎంపీపీ ఎస్ ప్రదీప్, కే.అర్జున్‌రావు, ఎం.శ్యాంసుందర్‌రావు, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరేండెంట్ డా.సురేంద్రబాబు, డా.సేసుబాబు, డా.సునీత, డా.హరిత, సీనియర్ అసిస్టెంట్ కాళీ చరణ్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

గిరిపుత్రులతో జనసేన గిరిజన గళం!

విశాలాంధ్ర-మందస : మందస మండలంలోగల గిరిజనుల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి మార్గాలు, భవిష్యత్తు పోరాట కార్యాచరణకు జిల్లా జనసేన నాయకులు ముందుకు వచ్చారు ఆదివారం మండలం డాబారుసింగ్ గ్రామంలో గిరి పుత్రులతో జనసేన గిరిజన గళం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీపిసిని చంద్రమోహన్ గిరిజనులతో మమేకమయి వారి సమస్యలు తెలుసుకున్నారు ముఖ్యంగా కుమ్మరకుటియా గ్రామంలో మూసివేసిన స్కూల్ కోసం అక్కడ ప్రజలు ప్రస్తావించగా దానిపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్కూల్ తెరిపించడానికి ఒత్తిడి తీసుకువస్తామన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనలను అధికార పార్టీ పూర్తిగా విస్మరించిందని చదుపుకునే స్కూల్ మూసివేయడంతో ప్రాథమిక విద్య అభ్యసించడం కోసం చిన్న చిన్న పిల్లలు ఏడు కిలోమీటర్లు నడిచి వెళ్లడం ఏంటని ప్రశ్నించారు. జనసేన పార్టీ ఎప్పుడు గిరిజనులకు అండగా ఉంటుందని గిరిజనుల అభ్యున్నత కోసం పాటుపడే పార్టీ అని వచ్చే ఎన్నికలలో జనసేన టీడీపీ కూటమికి అవకాశం ఇవ్వాలని అన్నారు. పలాస జనసేన సమన్వయకర్త డా.దుర్గారావు మాట్లాడుతూ తిత్లీ సమయంలో పార్టీ చేపట్టిన సేవ కారిక్రమాలు గుర్తు చేస్తూ ఎప్పుడు గిరిజనులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన నాయకులు అర్జున్ భూపతి, కూరాకుల యాదవ్, మెత్త అవినాశ్, పలాస నియిజక వర్గ నాయకులూ హరీష్ శ్రీకాంత్, దిలీప్ పాణిగ్రాహి, కోన కృష్ణారావు, వంశీకృష్ణ చౌధరి, లావేటి సురేష్, తేలుకాల సందీప్, కిరణ్, హరీష్, బమ్మిడి మహేష్, దినేష్ మరియు దిలీప్ పాత్రో పాల్గొన్నారు.

సమన్వయం లేక చెరో దారి!

ఇదీ... పలాస ప్రతిపక్ష రాజకీయం

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర స్థాయిలో టీడీపీ, జనసేన పార్టీలు పొత్తు ఉన్నప్పటికీ పలాస నియోజకవర్గంలో ఈ రెండు పార్టీల మధ్య సమన్వయం కనిపించడం లేదు. దీంతో రెండు పార్టీల నాయకత్వాలు చెరో దారిలో పయనిస్తున్నాయి. నియోజకవర్గం ఇన్‌చార్జీ గౌతు శిరీషా తనదైన శైలిలో పార్టీ కోసం పని చేస్తూ టిక్కెట్ ఆశిస్తున్నారు. రాజకీయ కదలికలు కూడా ముమ్మరం చేశారు. అయితే జనసేనతో పొత్తు ఉన్నప్పటికీ జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జీ డాక్టర్ దుర్గారావు తన కేడరుతో పాటు మండల స్థాయి కమిటీలతో గ్రామాల్లో తిరుగుతూ గ్లాసు గుర్తుసు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గం అసెంబ్లీ టిక్కెట్ ఖరారు కాకపోవడంతో టీడీపీ, జనసేన తలోదారి పట్టాయి. రెండు పార్టీలు మధ్య గ్రామస్థాయిలో సమన్వయం లేదు. గౌతు శిరీషా, డాక్టర్ దుర్గారావు వర్గీయులు కలిసి రాజకీయ సమావేశాలు నిర్వహించడం లేదు. దీంతో విభేదాలు కూడా రెండు వర్గాల్లో చోటు చేసుకున్నాయి. జనసేనకు పలాస నియోజకవర్గం టిక్కెట్ కేటాయించాలంటూ జనసేన శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ దృష్టికి ఇక్కడి శ్రేణులు ఇక్కడి రాజకీయ పరిస్థితులు తీసుకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే పార్టీ పరంగా టీడీపీ ఇన్‌చార్జీ శిరీషాతో సంబంధం లేకుండా గ్రామాల్లో జనసేన శ్రేణులు తిరుగుతూ ఇంటింటా గ్లాసు గుర్తుసు ప్రచారం చేస్తున్నారు. దీంతో రెండు పార్టీలు మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. టిక్కెట్ కోసం రెండు పార్టీలు పట్టుదలతో ఉన్నాయి. జనసేన పార్టీ ఇక్కడ పట్టుదలతో ఉండడంతో టీడీపీ ఇన్‌చార్జీ శిరీషా వెనుక వెళ్లడం లేదు. రెండు పార్టీలు మధ్య సమన్వయం లేకపోవడంతో జనసేనలో సీనియర్ నాయకులు సుజాతా పండా వైసీపీలో చేరారు. గతంలో ఈమె రాష్ట్రస్థాయిలో పార్టీ పదవులు అనుభవించారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ కోసం సుజాత పండా అహర్నిశలు శ్రమించారు. జనసేన టీడీపీ చెరో దారి కావడంతో రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు అయోమయంలో పడ్డారు.

పేదలందరికీ ఇళ్లు : మంత్రి ధర్మాన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు అనే కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం రూరల్ మండలం వప్పంగి గ్రామంలో జగనన్న లేఅవుట్ కాలనీ ను రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా తాము అందరికీ సంక్షేమ పథకాలు వర్తింప జేస్తున్నామని,. అలానే 75 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో ఇళ్లు లేని పేదలు అనేకమంది ఉన్నారని, అలాంటి వారి కలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ ప్రభుత్వం పేదల పక్షపాతం వహిస్తూ, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తోందని చెప్పారు. రానున్న కాలంలో మీకు మేలు చేసే ప్రభుత్వానికి మరోసారి మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపు ఇచ్చారు. అనంతరం 62 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయ భవనాలను ప్రారంభించారు. మంత్రితోపాటు గొండు కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

టిడిపి శ్రేణులు ఇంటిగ్రేటెడ్ శిక్షణ

విశాలాంధ్ర-కొత్తూరు : టిడిపి నాయుకులు ,కార్యకర్తలు రానున్న 80 రోజులు సైనకుల్లగా పని చేయాలని విజయం మనదే అని మాజీ ఎమ్మెల్యే, పాతపట్నం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి కలమట వెంకట రమణ మూర్తి అన్నారు ఆదివారం ఇక్కడ కలమట కళ్యాణ మండపంలో క్లస్టర్ 8, 9 క్లస్టర్‌లకు సంబంధించి ఇంఛార్జిలతో సమావేశమయ్యారు. ఇంటిగ్రేటెడ్ శిక్షణలో పార్టీ ఆశయాలు ఎన్నికలకు సమాయత్తం వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడం ఓటర్ జాబితాల పరిశీలన తదితర అంశాలను పార్టీ శ్రేణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ట్రైనర్ కత్తిరి వెంకట రమణ, పిఎంజి బాబు, ప్రహర్ష, మోహన్‌కృష్ణ ఆయా క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

వైకాపాలో మాయని విబేధాలు

నేతల తీరు పట్ల కేడర్‌లో అసంతృప్తి

విశాలాంధ్ర-సోంపేట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికీ విబేధాలు నేతల మధ్య కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆ పార్టీ అధిష్టానం శనివారమే యుద్ధానికి సిద్ధం పేరుతో ఎన్నికల ఢంకా మోగించిన విషయం తెల్సిందే. ఇటువంటి సందర్భంలో కూడా విబేధాలు రూపుమాపుకునే ప్రయత్నం చేయకుండా మరింత తీవ్రతరమయ్యేలా నేతలు వ్యవహరిస్తున్నా రంటూ ఆ పార్టీ కేడర్ అసంతృప్తి వ్యక్తం చేస్తుంది. పార్టీ ఇన్‌చార్జ్‌గా ఇప్పటి వరకు ఉన్న పిరియా సాయిరాజ్‌కు సోంపేట జెడ్పీటీసీ దంపతులు తడక యశోద, జోగారావులకు మధ్య, అలాగే సాయిరాజ్‌కు, కంచిలి జెడ్పీటీసీ దంపతులు ఇప్పిలి లోలాక్షి, కృష్ణారావులకు మధ్య గత ఎన్నికల నాటి నుంచి కొనసాగుతున్న విబేధాలు ఇప్పటికీ అలానే ఉన్నాయి. పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు, ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమాల్లో వీరంతా కలిసి పాల్గొనకపోవడం ప్రతి ఒక్కరూ గమనిస్తూనే ఉన్నారు. ఒకవేళ ఒకే వేదికపైకి హాజరైనా వీరి మధ్య ఎడమొహం, పెడమొహం తప్పడం లేదు. ఇటు సోంపేట, అటు కంచిలి మండలాల జెడ్పీటీసీ సభ్యులు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టించి పని చేసిన నేతలను పక్కన పెట్టి నియోజకవర్గ ఇన్‌చార్జ్ తనకు అనుకూలమైన కొత్తవాళ్లకు అందలం ఎక్కించారని అలాగే ప్రభుత్వ వ్యవస్థల్లో కీలకమైన రెవెన్యూ, పోలీస్, మండల పరిషత్ వంటి శాఖల్లో తమకు ఏమాత్రం విలువ లేకుండా, తమ మాట చెల్లుబాటు కాకుండా చేస్తున్నారని ప్రధానంగా ఆరోపిస్తూ వస్తున్న విషయం తెల్సిందే. ఇలా ప్రారంభమైన విబేధాలు వీరి మధ్య అలాగే కొనసాగుతున్నాయి. తాజాగా ఆదివారం సోంపేట పట్టణ వైకాపా సమావేశం జరుగుతుందని ఇన్‌చార్జ్ కార్యాలయంనుంచి సోషల్ మీడియాలో వెలువడిన సమాచారం పట్ల సోంపేట జెడ్పీటీసీ దంపతులు బహిరంగంగా స్పందించడం విశేషం. సదరు సమావేశానికి జెడ్పీటీసీ తడకయశోద, పలాసపురం సర్పంచ్ తడక జోగారావులు కూడా హాజరవుతున్నట్లు పేర్కొనడం పట్ల వారిద్దరు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తమకు ఎటువంటి ఆహ్వానం లేదని ఆదివారం సాయంత్రం వరకు తమకు ఎవరి నుంచి సమాచారం లేదని పేర్కొన్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడిన నేతలను విస్మరించడం దురదృష్టకరమని మండల ప్రజానీకం ప్రత్యక్షంగా గెలిపించిన జెడ్పీటీసీలను పక్కన పెట్టడం అవమానకరమని జెడ్పీటీసీ యశోద స్వయంగా సోషల్ మీడియాలో పేర్కొనడం గమనార్హం. ఆహ్వానించకపోవడం వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏమిటో తెలియదని పేర్కొన్నారు. జగన్‌ను ముఖ్యమంత్రి చేసేందుకు అందరినీ కలుపుకుని వెళ్లకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో జెడ్పీటీసీ పోస్టు ఆదివారం వైరల్‌గా మారింది. దీనిపై పార్టీ కార్యకర్తలు తీవ్రంగా స్పందించారు. వైకాపా అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందాలంటే ఇలాంటి పరిస్థితుల్లో అందరినీ కలుపుకుని వెళ్లకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. వైకాపాలో నెలకొన్న నేతల మధ్య ప్రత్యక్ష విబేధాలు ప్రస్తుత ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి రానున్న ఎన్నికలు విజయానికి మరింత సులభం కానున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. పార్టీలో విబేధాలను రూపుమాపి అందరి సహకారంతో ఐకమత్యంతో ఎన్నికల రణరంగంలో తెలుగుదేశానికి కంచుకోటగా పేరున్న ఇచ్ఛాపురంలో విజయం సాధించేందుకు పటిష్ట వ్యూహంతో పోరాడాల్సిన నాయకులు జగన్ చరిష్మాతో గెలుస్తామని ధీమాగా ఉండడం ఎంతమాత్రం సాధ్యం కాదని పలువురు పేర్కొంటున్నారు.

హామీ మిగిలింది... అభివృద్ధి ఆగింది

మోక్షం కలగని సోంపేట రోడ్డు విస్తరణ

విశాలాంధ్ర-సోంపేట : దశాబ్దాలుగా ప్రజలు ఎదురు చూస్తున్న సోంపేట పట్టణం రోడ్డు విస్తరణ ఇప్పటికీ కలగానే మిగిలిపోయింది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇక్కడ మేజర్ సమస్యపై ఎక్కడ చూసినా జనం ఇదే అంశంపై చర్చించుకుంటున్నారు. సోంపేట మెయిన్‌రోడ్డు అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆశలను అడియాశలుగా మార్చిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గ వైకాపా నేతలు ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోయారని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఇవిగో ప్రతిపాదనలు, అవిగో నిధులు అంటూ వైకాపా నేతలు ఏడాది క్రితం ఇదే రోడ్డుపై టేపులతో కొలతలు వేసి మరి మార్కింగ్‌లు చేయడం ఇప్పటి వరకు ప్రభుత్వం ఒక్క పైసా కూడా విదల్చకపోవడంతో ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సోంపేట మెయిన్‌రోడ్డు అభివృద్ధికి అవకాశాలు లేవని స్పష్టంగా తెలుస్తోంది. సోంపేట రహదారి అభివృద్ధి పట్ల గతంలో తెలుగుదేశం పార్టీ నేతలు ఇప్పటి ప్రభుత్వంలో వైకాపా నేతలు ప్రజలను ఊరించడం తప్ప చిత్తశుద్ధితో అభివృద్ధిపై శ్రద్ధ పెట్టడం లేదని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మెయిన్‌రోడ్డు అభివృద్ధి పేరుతో మంజూరైన కోట్లాది రూపాయలతో అరకొరగా అభివృద్ధి చేసి ప్రజలు హర్షించని రీతిలో రోడ్డును వెడల్పు చేసి అప్పటి నేతలు చేతులు దులుపుకున్న విషయం తెల్సిందే. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా సోంపేట మెయిన్‌రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు ఇప్పటికీ అలానే కొనసాగుతున్నాయి. విపరీతంగా పెరిగిన జనాభాతో పాటు వాహనాల సంఖ్యతో నిత్యం ట్రాఫిక్ కష్టాలు ప్రజల సహనాన్ని పరీక్షిస్తునే ఉన్నాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో పార్టీ నేతలు మెయిన్‌రోడ్డును తాము తీర్చిదిద్దుతామని శపదం చేసినప్పటికి వారి ప్రయత్నాలు ఇప్పటికీ ఫలించకపోవడం గమనార్హం. కొర్లాం జంక్షన్ నుంచి బారువ సోంపేట మీదుగా కంచిలి సమీపంలో ఫ్లైఓవర్ వరకు 60 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపించగా అధికారులు వాటిని అధ్యయనం చేసి 60 కోట్ల అంచనా వ్యయాన్ని 20 కోట్లకు కుదించారు. సోంపేట పట్టణంలో ఏడు మీటర్లు ఉన్న ప్రస్తుత రహదారిని 14 మీటర్లుకు పట్టణం బయట అటు కొర్లాం వరకు, ఇటు ఫ్లైఓవర్ వరకు 5 మీటర్ల రహదారిని 10మీటర్లుకు పెంచాలని చేసిన ప్రయత్నాలకు అధికారులు అధికభారం పేరుతో కేవలం పట్టణంలో రోడ్డు అభివృద్ధికి మాత్రం ప్రాధాన్యత ఇచ్చి 20 కోట్ల రూపాయలతో పంపించిన అంచనాలకు ఇప్పటికీ అతీగతీ లేకుండా పోయింది. సుమారు ఏడాది క్రితం నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా సాయిరాజ్, సోంపేట పట్టణ నాయకులు కలిసి మెయిన్‌రోడ్డు విస్తరణకు నిధులు మంజూరయ్యాయంటూ అభివృద్ధే ఆలస్యమని హడావుడి చేసిన విషయం అందరికీ తెల్సిందే అధికారులు చేపట్టాల్సిన రోడ్డు మార్కింగ్ పనులు నేతలు స్వయంగా టేపులు పట్టి మార్కింగ్ వేయడంతో మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా ఉన్న బడా వ్యాపారులతో పాటు చిల్లర వర్తకులు తీవ్ర ఆందోళన చెందిన విషయం తెల్సిందే. అక్కడితో నేతల్లో ప్రయత్నం లేకపోవడం, ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో స్థానికులు రోడ్డు అభివృద్ధి కొలతలకే పరిమితమైందని ఎద్దేవా చేస్తున్నారు.

నిధులు మంజూరైతే పనులు చేపడతాం : ఈ విషయమై సోంపేట ఆర్‌అండ్‌బి శాఖ వర్గాలను విశాలాంధ్ర సంప్రదించగా ఇంత వరకు సోంపేట రోడ్డు అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలకు నిధులు మంజూరు జరగలేదని స్పష్టం చేశారు. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పడం గమనార్హం.

మూగజీవాల అవేదన

- నిర్లక్ష్యపు నీడలో పశువుల సంత
- ఎండకు ఎండి... వానకు తడిసి...
- ఆశీలు ద్వారా ఆదాయం వస్తున్నా అభివృద్ధి మాత్రం శూన్యం



విశాలాంధ్ర-కోటబొమ్మాళి : జిల్లాలో అతి పెద్దదైన సంత అయిన నారాయణవలస గురువారం వారపు సంత నిర్లక్ష్యపు నీడలో కొట్టు మిట్టాడుతోంది. ఆవులు, ఎద్దులు, మేకలు, గొర్రెలు తదితర పశువులను గురువారంపు సంతకు అమ్మకాలు, కొనుగోలు కోసం వచ్చిన పశువులకు తాగేందుకు మంచినీరు లేక విలవిలలాడుతున్నాయి. కనీస మౌళిక సదుపాయాలు సంతలో లేకపోవడంతో మండుటెండలో, వర్షం పడితే వర్షంలో పశువులు ఉండాల్సి వస్తుంది. సంతకు క్రయవిక్రయాలకోసం వచ్చిన పాడిరైతుల వద్ద పెద్దఎత్తున అశీలు వసూళ్లు చేస్తున్నారు కాని, కనీస సౌకర్యాలు కల్పించలేదని పాడిరైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సంత అవరణలో కనీసం రేకుల షెడ్ కూడా నిర్మించకపోవడంతో జీవాలను తీసుకువచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మరుగుదొడ్లు, తాగునీటి వసతి కూడా లేకపోవడంతో అవస్థలు పడుతున్నా మని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు వాపోతున్నారు. నందిగాం, టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, నరసన్నపేట, జలుమూరు, పోలాకి, సారవకోట తదితర మండలాలకు చెందిన రైతులు ప్రతి గురువారం ఇక్కడికి వస్తుంటారు. జీవాల అమ్మకాలు, కొనుగోలు భారీగా సాగుతుంటాయి. ప్రతివారం మూడు నుంచి ఐదు వేల జీవాలు అమ్మకాలు, కొనుగోలుతో సుమారు రూ. 50 లక్షలు వరకు లావాదేవీలు ఉంటాయని స్థానికులు వివరిస్తున్నారు. ఈ సంత ద్వారా కోటబొమ్మాళి మండలపరిషత్‌కు, నారాయణవలస పంచాయతీలకి ప్రతి యేటా రూ. 40 లక్షలు నుంచి రూ. 80 లక్షలు వరకు ఆశీల ద్వారా ఆదాయం వస్తుంది. అయితే సంబంధిత అధికారులుగాని, ప్రజా ప్రతినిధులు కాని ఈ సంత వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ పశువుల సంతపై దృష్టి సారించి కనీస సదుపాయాలు కల్పించాలని స్థానికులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

రైతుల అవస్థలు ఎవరూ పట్టించుకోరు : వివిధ మండలాలకు నుంచి వచ్చిన పాడిరైతులకు, సంతకుతీసుకువచ్చిన పశువులకు తాగటానికి మంచినీరు, నీలువనీడలేదకానీ, అశీలు మాత్రం పశువులు చెల్లినా చెల్లకపోయినా సంతలో అడుగుపెట్టగానే డబ్బులు చెల్లించాలని. ఈ విషయంపై అశీల వసూళ్ళు చేసేవారికి అడిగితే మేము పాటపాడాము, వసూళ్ళు వరకే మా బాద్యత అని తేల్చి చెబుతున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు వీటిపై దృష్టి సారించాలని పాడి రైతులు కోరుతున్నారు.

రాష్ట్ర భవిష్యత్తు నిర్ధారకులు మీరే

- టిడిపి కండువా కప్పుకున్న 30 కుటుంబాలు
- సంపద సృష్టించేది 'చంద్రబాబే' : టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాష్ట్ర భవిష్యత్తును రానున్న ఎన్నికల్లో నిర్ధారించేది మీరే అని, యువత భాగస్వా మ్యంతోనే తెలుగుదేశం పార్టీకి అందించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. ఆదివారం కృష్ణాపురంలో 30 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. సందర్భంగా గ్రామంలో తిరుగుతూ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రవి కుమార్ మాట్లాడుతూ మన పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే, యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కాలంటే, ఒక చంద్రబాబు నాయుడు కే సాధ్యపడుతుందని తెలిపారు. ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసు కుంటుందని అన్నారు. 55 లక్షల మంది రైతు లకు రుణమాఫీ చేసింది తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ మాయ మర్మములతో ప్రజలను నమ్మబలికించిన జగన్మోహన్ రెడ్డి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రైతు భరోసా పేరిట వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందించిన ఘనత తెలుగుదేశం పార్టీది అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్ర సంపదను కొల్లగొట్టి అభివృద్ధి లేని ఆంధ్రప్రదేశ్గా మార్చా రని అన్నారు. 50 ఏళ్లు దాటిన దళితులకు డప్పు కళాకారులకు 3000 పింఛను అందిం చిన ఘనత టిడిపిది అన్నారు. వైసీపీ అధికా రంలోకి వచ్చిన తర్వాత వివిధ కారణాలు చూపి ఏడు లక్షల మందికి పింఛను లో కోత విధించారని అన్నారు. పాదయాత్రలో హామీ లకు వర్షం కురిపించి అధికారం చేపట్టిన తర్వాత టిడిపి అమలు చేసిన 100 పథకా లను రద్దు చేసిన చరిత్ర హీనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. 39 పథకాలను అమలు చేసి ఏదో ఘనకార్యం చేసినట్లు జబ్బుల సరుసు కుంటున్నారని విమర్శించారు. ప్రపంచ చరిత్రలోనే రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఒక ఆంధ్రప్రదేశ్ కాదా అని నిలదీశారు.

టిడిపిలో చేరిన 30 కుటుంబాలు... పట్టణంలోని కృష్ణాపురం రెండవ వార్డ్ లో 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చు కున్నాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని ఉద్యోగాలు కల్పించే నేత చంద్రబాబు నాయుడు అని నమ్మి ఆ పార్టీలో చేరుతున్నట్లు వారి ప్రకటించారు. టిడిపిలో చేరిన వారికి కండువా వేసి పార్టీలోకి రవి కుమార్ ఆహ్వానించారు. చంద్రబాబు నాయు డు మీద సమ్మకంతో యువత టిడిపిలో చేరికల పర్వం కొనసాగు తుంద న్నారు. రాజధాని కోసం రైతులు భూములు ఇస్తే వారి నైవంచనకు గురిచేసి మూడు ముక్కలాడు తున్న జగన్మోహన్ రెడ్డిని ప్రజలు గద్దె దించా లని పిలుపునిచ్చారు. సంపద సృష్టించే అమ రావతిని నాశనం చేసిన జగన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలి అన్నారు. ముందుగా యువత ఉత్సాహంగా మేళతాళాలతో గ్రామంలో కలి యతిరిగారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పలనాయుడు, వైస్ చైర్మన్ కూన రాజ్యలక్ష్మి, రిటైర్డ్ తాసిల్దార్ పేడాడ జనార్ధన్ రావు, భానోజీరావు, సనపల రామ్మూర్తి, గ్రామ పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు యువకులు ఉన్నారు.

వైసీపీ నుంచి అందుకే బయటకొచ్చా

విశాలాంధ్ర-జలుమూరు : వైసీపీని వీడి టీడీపీలోకి చేరడానికి గల కారణాన్ని శ్రీముఖలింగం గ్రామ సర్పంచ్ సతీష్ జలుమూరు సమావేశంలో ప్రజలకు తెలియజేశారు. వైసీపీ సైకో పాలనలో ఒక సర్పంచ్‌కి గాని, ఎంపీపీకి గాని, ఎంపీటీసీకి గాని, జెడ్పీటీసీకి గాని విలువ లేదని విమర్శించారు. గ్రామాలను అభివృద్ధి చేయటం లేదన్నారు. అందుకనే ప్రజా సంక్షేమాన్ని ఆలోచించే టీడీపీలో చేరానని తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధి కావాలంటే జగన్ పోవాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రాష్ట్రానికి అభివృద్ధి, ప్రజలకు సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగం కావాలంటే వస్తున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి పోయి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని మాజీ సర్పంచ్, మాజీ నీటిసంఘం అధ్యక్షుడు ఉప్పాడ జయరాం అన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలమేరకు కోటబొమ్మాళి మండలం చిన్న హరిశ్చంద్రపురం గ్రామంలో టిడిపి నాయకులతో కలిసి ఆదివారం భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అందించబోయే పథకాలను ప్రమాణపత్రం ద్వారా ఇంటింటికి అందజేశారు.